క్లుప్తంగా

నేడు ఉచిత షుగర్ పరీక్షలు

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ఉదయం 6 గంటల నుండి ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి షుగర్ వ్యాధిగ్రస్తులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. షుగర్ పరీక్ష చేయించుకోవాలనుకునేవారు పడగడపున ఏమి తినకుండా రావాలన్నారు. షుగర్ సమస్యలతో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఇసీ దినేష్‌రెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు 9963170177, 0856286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : విజయవాడ మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్‌లో శనివారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రణీత కుమార్ బామర్ది సతీష్, శిరీష వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

శాశ్వత అన్నదానానికి రూ.5 లక్షల విరాళం



విరాళం అందిస్తున్న నామా చిన్నయ్య కుటుంబ సభ్యులు

వేంపల్లె : శ్రీశ్రీ గౌరిదేవి బలిజ సంఘం శాశ్వత అన్నదానానికి నామా నారమ్మ, నామా చిన్నయ్య దంపతుల కుమారుడు నామా నిత్యానంద్(ఎన్ఆర్ఐ) విరాళం అందజేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. శనివారం గౌరిదేవి ఆలయంలో దాత రూ.5,16,116ల నగదును అందజేశారు. అనంతరం కుళాయప్ప, చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆ నగదు రాబడిని ప్రతి ఏడాది కార్తీక మాసం శ్రీగౌరీదేవి పండుగ పూర్తయిన తర్వాత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే దాతకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు ప్రసాద్‌శర్మ, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అక్క మహాదేవి జయంత్యుత్సవాలు



భజనలు నిర్వహిస్తున్న సత్యసాయి భక్తులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక బసవన్నకట్ట ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీగురు జంగమ వీరశైవ లింగాయతి సంఘం ఆధ్వర్యంలో అక్క మహాదేవి జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్క మహాదేవి చిత్ర పటం ఉంచి ప్రత్యేక కలశాలను ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

చెత్తను తొలగించారు



చెత్తా చెదారాలను తొలగిస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్

వేంపల్లె : స్థానిక శ్రీకృష్ణ ఆలయం వద్ద చెత్తాచెదారాలను గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. గత శుక్రవారం సాక్షి దినపత్రికలో చెత్తాచెదారాలను తొలగించండి సారూ అనే శీర్షికన వార్త ప్రచురితం కావడంతో గ్రా మపంచాయతీ అధికారులు స్పందించారు. గత నెల రోజులుగా ఆలయం వద్ద చెత్తాచెదారాలను తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో కాలనీవాసులు గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని సాక్షి విలేఖరి వద్ద మొరపెట్టుకున్నారు. కథనం రావడంతో అధికారుల్లో చలనం వచ్చి శనివారం పంచాయతీ శానిటరీ మేస్త్రీ మల్లికార్జున దగ్గరుండి చెత్తాచెదారాలను తొలగించారు. దీంతో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

కొండాపురం : మండలంలోని ఓబన్నపేట పునరావాస కేంద్రంలో శనివారం శ్రీకొదండ రామాలయంలో సీతారాములకు కల్యాణం వేదపండితులతో శనివారం ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామోత్సవాన్ని వైభంగా నిర్వహించారు.

ఇంటర్ ఫలితాలలో సత్తా చాటారు



షేక్ తహసీన్



హలీమా సాదియా



ఆల్ఫియా ఖాన్



అభిషేక్‌రెడ్డి



సాహితీ



దక్షఅక్షయరెడ్డి



జ్యోష్ణ



సునీల్ కుమార్



యశ్వంత్



హరీష్‌కుమార్‌రెడ్డి



హర్షితఫయాజ్



ఫయాజ్

పులివెందుల టౌన్ : ఇంటర్ పరీక్షా ఫలితాలు శనివారం వెలువడిన నేపథ్యంలో పులివెందుల ఇంటర్ విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. పట్టణంలోని వైఎస్‌వీఆర్ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో షేక్ తహసీన్ 981 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలవగా, ఆయేషా 961 మార్కులు, గ్రీష్మ 957 మార్కులు సాధించగా, ఎంపీసీ విద్యార్థిని ఆల్ఫియా ఖాన్ 967 మార్కులు, జాస్మిన్ 939 మార్కులు, పి.చందన 936 లు సాధించారు. ఇంటర్ సీఈసీ విభాగంలో వైజయంతి 968 మార్కులు, కీర్తన, శశికళలు 928 మార్కులు గౌతమి 921, సీఈసీ విభాగంలో రిద్రు 914లు సాధించారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ విభాగంలో హలీమా సాదియా 428, సంజన 422, భాను 420లు సాధించగా, ఎంపీసీ విభాగంలో జ్యోష్ణ 463, శైలజ 460, ఫమీనా 423, సీఈసీ విభాగంలో చైతన్య 465, గీతాంజలి 450, రహజాన్ 448, హెచ్‌ఈసీ విభాగంలో సునీత 485లు మార్కులు సాధించి మంచి ఫలితాలు సాధించారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గణేష్ తెలిపారు.

అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో యశ్వంత్ 966, ఎంపీసీలో సునీల్‌కుమార్ 954, సీఎస్ఈ (ఒకేషనల్)రక్షిత 953, అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అజీజ్ సీఎస్ఈ(ఒకేషనల్)లో 493, రాజేశ్వరి ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఒకేషనల్) 474, రాజేష్ హెచ్‌ఈసీలో 411 మార్కులు సాధించి మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ లీలాధర్‌రెడ్డి తెలిపారు. అలాగే పట్టణంలోని బెస్తవారిపల్లె గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో బైపీసీ విభాగంలో శ్రీనివాసులరెడ్డి 432 మార్కులు సాధించారన్నారు.

శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల విజయకేతనం

పట్టణంలోని శ్రీసాయిచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో విజయ కేతనం ఎగురవేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో అభిషేక్‌రెడ్డి 462 సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. బైపీసీ విభాగంలో సాహితీ 429 మార్కులు, సీఈసీలో దక్షఅక్షయరెడ్డి 448 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సర బైపీసీ విభాగంలో ఎస్.హరీష్‌కుమార్‌రెడ్డి 981 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే ఎంపీసీ విభాగంలో వి.హర్షిత 963 మార్కులు, సీఈసీ విభాగంలో ఫయాజ్, 864 మార్కులు సాధించారు. తమ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులకు 400 లకుపైగా మార్కులు సాధించారని, అలాగే 18 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు 900 మార్కులకుపైగా సాధించారని కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నీరజారెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులకు అసాధారణమైన కోచింగ్‌ను అందించడంలో విజయం సాధించామన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎ.నారాయణరెడ్డి, డైరెక్టర్ పి.వెంకట సుబ్బారెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ ఎద్దుల గంగిరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

వేంపల్లె : స్థానిక తల్లిశెట్టి శేషమ్మ బాలికల పాఠశాల అప్ గ్రేడ్ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో 25 మంది బాలికలు పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణత సాధించి, 65 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు హెచ్ఎం చెరుకూరి శ్రీనువాసులు తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో 25 మందికి 18 మంది ఉత్తీర్ణత సాధించి 72 శాతం వచ్చినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉర్దూ కళాశాలకు సెకండ్ ఇయర్ 97 శాతం, మొదటి సంవత్సరంలో 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు. ఎంపీసీ సయ్యద్ ఇమాంబీ 957, బైపీసీలో షేక్.మోబినా 950, సీఈసీలో షేక్ ఫమీహ 921, హెచ్‌ఈసీలో షేక్ సమీరా 608 మార్కులు సాధించారన్నారు. ఫస్టియర్ ఎంపీసీ గ్రూపులో షేక్ నఫీసా 417, బైపీసీలో షేక్ నూర్జహాన్ 425, సీఈసీలో కె.ఎస్.సమీరా 452, హెచ్‌ఈసీలో షేక్ మిస్బా 362 మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చినట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఉర్దూ జూనియర్ కళాశాలల్లో ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో చేరేందుకు అడ్మిషన్లు పొందవచ్చునన్నారు.

ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు

లింగాల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల,



సి.భావన



పి.చైతన్య

ఇప్పట్ల గ్రామ సమీపంలోని ప్రతిభా గురుకుల పాఠశాలల్లో ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రతిభా గురుకుల కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మొదటి సంవత్సరంలో 66 మంది పరీక్షలు రాయగా.. 62 మంది ఉత్తీర్ణత సాధించి 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సత్యవతమ్మ తెలిపారు. సెకండియర్ బైపీసీలో సి.భావన 925 మార్కులు, ఎంపీసీలో పి.చైతన్య 887మార్కులు సాధించి విద్యార్థులు కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 50 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రాజశేఖర రెడ్డి తెలిపారు. అలాగే మొదటి సంవత్సరంలో 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 55 మంది ఉత్తీర్ణత సాధించారని, 82.08 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ కళాశాలలో లింగాల గ్రామానికి చెందిన కొమ్మద్ది హర్షియ 834మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిందన్నారు.

ఇంటర్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

వేముల : ఇంటర్ ఫలితాలలో వేములలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 19 మంది హాజరు కాగా, 18 ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 75 మంది హాజరు కాగా, 57 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీ విభాగంలో ప్రణీత 446 మార్కులు, రాగిని 445 మార్కులు, బైపీసీ విభాగంలో యశస్విని, 360 మార్కులు సాధించారన్నారు. అలాగే కస్తూర్బా పాఠశాలలో మంజుశ్రీ 423 మార్కులు సాధించారని, సెకండియర్ బైపీసీలో పి.కుమారి 860 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ శారద తెలిపారు.

సింహాద్రిపురం..

సింహాద్రిపురం : ఇంటర్ ఫలితాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులు ప్రతిభ చూపినట్లు కళాశాల ఎస్ఓ గురుదేవి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో సోనియా బీ 925 మార్కులు, జయశ్రీ 886 మార్కులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో నందు 429, సుష్మా 428, అర్పిత 424 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

ప్రభుత్వ కళాశాలల్లో సత్తా చాటిన విద్యార్థులు

చక్రాయపేట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గండి గురుకుల కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల కళాశాలల్లో ఇంటర్ మీడియట్ విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్‌లో వంద శాతం ఫలితాలు వచ్చినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు తెలిపారు. చక్రాయపేట జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో లీలావతి(447), బైపీసీలో గంగోత్రి(410), సీఈసీలో మహమ్మద్ రఫీ (373) మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో రెడ్డి శంకర్(938), బైపీసీలో బాలచంద్ర(910), సీఈసీ జస్వంత్(712) మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే గండి గుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో రాజు (449), బైపీసీలో గోవర్ధన్ (426), ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ హిమ సాయి(943), బైపీసీలో పవన్‌కుమార్ (872), మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం గౌతమి(414), ద్వితీయ సంవత్సరంలో నందిని(908) మార్కులు సాధించారు.

ఎస్పీ జూనియర్ కాలేజి విద్యార్థుల ప్రతిభ



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు పాఠశాల యాజమాన్యం

జమ్మలమడుగు : ఎస్పీ జూనియర్ కాలేజికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 5, 7, 9వ ర్యాంకులు సాధించినట్లు కాలేజి కరస్పాండెంట్ పాల నాగేశ్వర రెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో హెచ్.హాసినిబాయ్ 470 మార్కులకు 464 మార్కులు సాధించిన రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో, జి.సహస్ర 462 మార్కులతో ఏడవస్థానం, సి.మమత 460 మార్కులతో తొమ్మిదవ స్థానంలో సీఈసీ విభాగం 500 మార్కులకు 465 మార్కులు సాధించి పట్టణంలో మొదటిస్థానంలో నిలిచినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో కె.సర్వజ్ఞ 987, బైపీసీలో 972, గురులలిత 971 మార్కులు సాధించి ప్రతిభను చాటినట్లు వివరించారు.

ఇంటర్‌లో సత్తా చాటిన విద్యార్థులు

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.శ్రీరామ్ 984 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. బైపీసిలో బీడాలి 930, సీఈసీలో నూర్‌బాషా 911 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ త్రివిక్రమర్‌రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 150 మందికి 130 మంది, మొదటి సంవత్సరంలో 145 మందికి 75 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. చిలంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీసీలో గాయత్రి ద్వితీయ సంవతసరంలో 869 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని ఆ కళాశాల లెక్చరర్ సావిత్రి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 50 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 67 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు.

ఏపీ మోడల్ స్కూల్‌లో 81 శాతం ఉత్తీర్ణత

వల్లూరు : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో గంగాయపల్లెలో వున్న ఏపీ మోడల్ స్కూల్ కమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేష్‌బాబు తెలిపారు. మొదటి సంవత్సరం 84 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 62 మంది ఉత్తీర్ణులై 74 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి మొత్తం 63 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51 మంది ఉత్తీర్ణులై 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందులో కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని ఎస్ దివ్య సాయి 940 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని కే స్పందన 935 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఆర్ స్పందన 422 మార్కులు, బైపీసీ విద్యార్థిని జీ లక్ష్మీదేవి 406 మార్కులు, సిఈసీ విద్యార్థిని ఎమ్ ముబీన్ 443 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాలల్లో 58 శాతం ఉత్తీర్ణత

పెండ్లిమర్రి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాలల్లో 58 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 38.5 శాతం,సెంకడ్ ఇయర్‌లో 58 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

డ్రైనేజీలో కలుషితమైన తాగునీటి పైపులైన్

- కుళాయిల్లో నుంచి వస్తున్న మురికి నీరు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

వేంపల్లె : స్థానిక శ్రీరామ్ నగర్ గుట్ట ప్రాంతంలో డ్రైనేజీ కాలువల్లో ఉన్న తాగునీటి పైపులైన్ కలుషితం కావడంతో కుళాయిల్లో నుంచి మురికి నీరు నల్లగా వస్తున్నాయి. దీంతో శ్రీరామ్ నగర్ గుట్ట వీధి, కాలేజీ రోడ్డు, గండి రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కుళాయిల్లో నుండి వస్తున్న మురికి నీటిని చూసి ఆందోళన చెందుతున్నారు. ఐదు రోజులుగా కుళాయిల్లో నుంచి మురికి నీరు వస్తుండటంతో పంచాయతీ సిబ్బందికి అ ప్రాంతంలో ఉన్న ప్రజలు సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదని చెబుతున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఇఓ లేక పోవడంతో ప్రజలు కూడా ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కావడం లేదని ప్రజలు అంటున్నారు. సిబ్బందికి జీతాలు రాక పోవడం వల్ల సిబ్బంది కూడా ప్రజలు చేసిన ఫిర్యాదులను పట్టించుకోకపోవడంతో కుళాయిల్లో నుండి వస్తున్న మురికి నీటినే పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.



కొళాయిల నుంచి వస్తున్న కలుషిత నీరు

వైభవంగా సాగిన అగ్ని హోత్రం

వీరపునాయునిపల్లె : మండలంలోని సంగాలపల్లెలో శ్రీ శివకృష్ణ గోశాలలో పౌర్ణమి సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో శనివారం అగ్ని హోత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు సహదేవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రైతుల్లో చైతన్యం వచ్చి పంట మార్పిడితో గో ఆధారిత వ్యవసాయం చేయాలన్నారు. అగ్ని హోత్రం చేయడం వలన సకాలంలో వర్షాలు వస్తాయన్నారు. గోశాల వ్యవస్థాపకులు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గో మూత్రంతో పేడతో కషాయాలు చేసి పంటలపై పిచికారి చేస్తే తెగుళ్ల నుండి పంటలను రైతులు కాపాడుకోవచ్చన్నారు. రైతు సోదరులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



అగ్నిహోత్రం కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు

పుష్పగిరిలో గిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ప్రముఖులు

వల్లూరు : పవిత్ర పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో పౌర్ణమి సందర్భంగా శనివారం గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మొదట జిల్లా దేవాదాయ శాఖ, ఆలయ అనువంశిక ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అఖిల్‌దీక్షితులు ఆలయ ప్రాంగణంలో గోపూజను నిర్వహించారు. అనంతరం గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. భక్తులకు మజ్జిగతో పాటు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉచిత వాహన సదుపాయం ఏర్పాటు చేసిన బసిరెడ్డి, అర్చకులు సుమంత్ దీక్షితులు, సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రదక్షిణ కార్యక్రమంలో తమిళ యువ హీరో హమరేష్, నిర్మాత సతీష్‌కుమార్, శివభక్తేంద్ర స్వామి ఆలయ వ్యవస్థాపకులు, ప్రొద్యూసర్ బాబురెడ్డిస్వామి, గానుగపెంట హనుమంతరావు, టూరిజం సలహాదారులు వెల్లాల వెంకటేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాదీపం అంబేడ్కర్

కమలాపురం : అణగారిన వర్గాల ఆశాదీపం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కళాశాలలో మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ ఆధ్వర్యంలో ముందస్తు అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాలకు ఆశాదీపం అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ రాజకీయ వేత్తగా, రాజనీతి శాస్త్రవేత్తగా, న్యాయ శాస్త్ర కోవిదునిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, సామాజిక వేత్తగా దేశం కోసం ఎంతో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పొందిన మొదటి వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. అధ్యాపకులు అంబేడ్కర్ చేపట్టిన పదవులు, చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా పౌర్ణమి వేడుకలు



ప్రత్యేక పూజలందుకొన్న కాశిరెడ్డి నాయన

వీరపునాయునిపల్లె : వేంపల్లె, ఎర్రగుంట్ల ప్రధాన రహదారిలోని ఎన్.పాలగిని క్రాస్ వద్ద వెలసిన కాశిరెడ్డినాయన ఆలయం, సంగాలపల్లెలో వెలసిన గోశాలలో శనివారం ఘనంగా పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి కాశినాయన ఆలయంలోని మూల మూర్తితో పాటు ఉత్సవ మూర్తికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గోశాలలోని గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ప్రాంగణంలోని కృష్ణాలయంలో భాగవతపఠణం, గీతా పారాయణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఆలయాల నిర్వాహకులు అన్నదాన కల్పించారు.

ఉయ్యాలవాడ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం

పులివెందుల టౌన్ : పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.శ్రీనివాసులురెడ్డి ఆర్‌సీడీఎస్ అధ్యక్షుడు సురేంద్రారెడ్డికి రూ.10,116ల నగదును అందించారు. అనంతరం వేలూరు శ్రీనివాసులరెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌సీడీఎస్ అధ్యక్షుడు మాట్లాడుతూ త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రఘురాం రెడ్డి, రెడ్డి ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసులరెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను అందిస్తున్న ఆర్‌సీడీఎస్ అధ్యక్షుడు

రోడ్లపైన వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు

పులివెందుల రూరల్ : పట్టణంలో రోడ్లపైన వాహనాలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ చాంద్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని కడప రోడ్డులో ఆయన వాహనాదారులు ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నేమ్ నిబంధనలను పాటించాలన్నారు. ముఖ్యంగా రోడ్లపైన దుకాణాల ముందర వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఉంచితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పూలంగళ్ల సర్కిల్, మెయిన్ రోడ్డు, పార్నపల్లె రోడ్డు తదితర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఉంచకుండా తగు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



మెయిన్ రోడ్డులో వాహనదారులకు సూచనలు ఇస్తున్న సీఐ చాంద్‌బాషా

మాజీ సర్పంచ్ గౌస్‌పీర్ మృతి



గౌస్‌పీర్

కమలాపురం : కమలాపురం మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఎం.గౌస్‌పీర్ (71) శనివారం మృతి చెందారు. కొద్ది రోజులుగా ఆయన శ్వాసకోశ వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. శనివారం తుది శ్వాస విడిచారు. 1995 నుంచి 2001 వరకు కమలాపురం సర్పంచ్‌గా ప్రజలకు మంచి సేవలు అందించారు. 2001 నుంచి 2005 ఆయన సతీమణి చాంద్‌బేగం సర్పంచ్‌గా పని చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి మృతుని నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కమలాపురం పెద్ద దర్గా పీఠాధిపతి ఫైజుల్ గఫార్ షా ఖాద్రి, దర్గా కన్వీనర్ ఇస్మాయిల్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు సాయినాథ శర్మ తదితరులు నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు

సన్మానం



రామమోహన్‌ను సత్కరిస్తున్న పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది

చింతకొమ్మదిన్నె : బయనపల్లెలోని శ్రీ వెంకటేశ్వర (ఎయిడెడ్) ఉన్నత పాఠశాలలో చదివిన రామమోహన్ క్రీడల కోటలో రైల్వేశాఖలో ఉద్యోగం సాధించినందుకు శనివారం మండలంలోని వెంకటేశ్వర హైస్కూల్లో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రామమోహన్ ఖోఖో క్రీడలో జాతీయస్థాయిలో పాల్గొనడంతో ఉద్యోగ రిజర్వేషన్ అర్హత పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆర్థోపెడిక్ వైద్యాధికారి శివబాబు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల్లో రాణించినటువంటి విద్యార్థులకు ప్రభుత్వం మూడు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. రామమోహన్ లాంటి క్రీడాకారుడిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని క్రీడా పోటీల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీనదయాల్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.